Registered No. HSE/49. [Price : Rs. 1.20 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 6] HYDERABAD, WEDNESDAY, MARCH 25, 2015.

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th March, 2015.

L. A. BILL NO. 6 OF 2015.

A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH LABOUR WELFARE FUND ACT, 1987.,

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-sixth Year of the Republic of India as follows :-

1. (1) This Act may be called the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Act, 2015. Short title and Commencement.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Labour Welfare Fund Act, 1987 has been enacted by the State of Andhra Pradesh, with an intention to provide for the establishment and administering of Labour Welfare Fund, so as to promote welfare of Labour in the State.

According to sub-section (1) of section 10 of the said Act, every employee shall contribute Rs. 2 per year to the Fund and every employer shall, in respect of each such employee, contribute Rs. 5 per year to the Fund. As the said amounts of contributions are prescribed in the year 1987 and are very low, it has been decided to revise the amount of contribution of employees and employer from Rs. 2 to Rs. 30 and Rs. 5 to Rs. 70 respectively, so as meet with the present cost of living by amending the said provision.

According to clause (2)(i)(b) of section 2 of the Act, any person, who being employed in a supervisory capacity, draws wages exceedings Rs.1,600/- p.m. is not included within the definition of the employee. It has been viewed from the working of the Act that such of the employees falling under the said category under wrong notion are not paying contribution as required under section 10 of the Act. It has, therefore, been felt necessary to remove such ambiguity from any pale of doubt by omitting the said provision of the section.

Further, a "factory" as defined in section 2(m) of the Factories Act, 1948 is included within the meaning of the word "estblishment" as defined in section 2(4)(i) of the Act. It has been decided to bring all the notified factories under section 85(1) of the Factories Act, which are employing persons who are under unorganized sector within the purview of the Act by suitably amending the said provision of the Act.

According to sub-section (3) of section 8 of the Act, the Board shall publish a notice, containing such particulars as may be prescribed:

(a) by exhibiting on the notice board of the establishment.

(b) by publishing in the Andhra Pradesh Gazette, and

(c) by publishing in any two newspapers having wide circulation and in the language commonly understood in the area in which the establishment situated and such notice shall be so published ordinarily in the months of June and December every year for a period of three years from the date of transfer of the unpaid accumulations to the Board.

On the administration of the Act for the past two decades, it has been observed that the requirement of the publication in any two newspapers under said section 8(3)(c) of the Act is very expensive and even in some cases, the amount of unpaid accumulations for which notification is to be issued will not be sufficient to meet the expenditure for such publication. As such, it has been felt necessary to dispense with such requirement by omitting the said provision.

According to sub-section (5) of section 8 of the Act, where claim is received whether in pursuance of the notice otherwise, within a period of four years from the date of first publication of the notice in respect of such claim, the Board shall transfer such claim to the authority.

It has been observed that the said maximum period of four years after the date of transfer of unpaid accumulations to the fund is not required in view of the maximum period of three years specified under section 2(11) of the Act, and hence it would suffice to limit one year from the date of publication instead of four years. Accordingly, it has been decided to amend the provision suitably.

According to section 26(2) of the Act, no court inferior to that of a Magistrate of First Class shall try any offence punishable by or under this Act. In many Labour Laws, to facilitate speedy trial of the cases, courts of Magistrate of Second Class and Special Magistrate Courts were set up. Accordingly, it has been decided to amend the provision for empowering Courts of Second Class Magistrates or above to try any offences under the Act.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015, after it is passed by both Houses of the State Legislature may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**K. ATCHANNAIDU,**
Minister for Labour & Employment,
Factories, Youth & Sports, Skill
Development and Entrepreneurship.

**K. SATYANARAYANA RAO,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, మార్చి 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 6వ శాసనసభ బిల్లు

## ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది :-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి (సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 34వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987లోని 2వ పరిచ్ఛేదములో,-

(ఎ) ఉప-పరిచ్ఛేదము (2)లోని అంశము (i)లో గల ఖండము (బి)ని వదిలివేయవలెను ;

(బి) ఉప-పరిచ్ఛేదము (4)లోని అంశము (i)నకు బదులుగా ఈ క్రింది కొత్త అంశమును ఉంచవలెను, అదేదనగా :-

## ఉద్దేశాలు - కారణాలు

రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమమును పెంపొందించుటకు వీలుగా, కార్మిక సంక్షేమ నిధిని స్థాపించి, నిర్వహించుట కొరకు నిబంధించు ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టము, 1987ను చేసినది.

సదరు చట్టము యొక్క 10వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1) ప్రకారం, ప్రతి ఉద్యోగి నిధి నిమిత్తము సంవత్సరమునకు రూ. 2/-లు చందా చెల్లించవలెను, అదే విధంగా ప్రతి యజమాని నిధి నిమిత్తము అట్టి ప్రతి ఉద్యోగి విషయంలో సంవత్సరమునకు రూ. 5/-లు చందా చెల్లించవలెను. సదరు చందా మొత్తములను 1987 సంవత్సరములో నిర్ణయించడం జరిగింది. అవి చాలా తక్కువగా ఉన్నాయి. అందువల్ల, సదరు నిబంధనను సవరించడం ద్వారా ప్రస్తుత జీవన వ్యయాన్ని భరించడానికి వీలుగా ఉద్యోగుల మరియు యజమాని యొక్క సదరు చందా మొత్తమును వరుసగా రూ. 2/- నుండి రూ. 30/-లకు మరియు రూ.5/- నుండి రూ. 70/-లకు సవరించాలని నిర్ణయించడమైనది.

ఈ చట్టము యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (2)(i)(బి) ప్రకారం, సూపర్ వైజర్ హోదాలో నియమించబడి, నెలకు రూ. 1,600/-లకు మించి జీతమును పొందుతున్న వ్యక్తిని, ఉద్యోగి యొక్క నిర్వచనంలో చేర్చలేదు. అపోహపడు భావం క్రింద సదరు కేటగిరి క్రిందకు వచ్చే అట్టి ఉద్యోగులు చట్టము యొక్క 10వ పరిచ్ఛేదము క్రింద కోరబడునట్టి చందాను చెల్లించడం లేదని చట్టము అమలు తీరును బట్టి అభిప్రాయపడడమైనది. కాబట్టి పరిచ్ఛేదము యొక్క అట్టి నిబంధనను వదలి వేయడం ద్వారా, ఏదేని కొద్దిపాటి సందేహం ఉత్పన్నమైనపుడు అట్టి సందిగ్ధతను నివృత్తి చేయుట అవసరమని భావించడమైనది.

తదుపరి, ఫ్యాక్టరీల చట్టము యొక్క 2(ఎమ్) పరిచ్ఛేదములో నిర్వచించబడిన ఒక "ఫ్యాక్టరీ"ని చట్టము యొక్క 2(4)(i) పరిచ్ఛేదములో నిర్వచించబడిన "సంస్థ" అను పదము అర్థము లోపల చేర్చడమైనది. చట్టము యొక్క సదరు నిబంధనను తగు విధంగా సవరించడం ద్వారా చట్టపు పరిధిలో అసంఘటిత రంగం క్రింద వ్యక్తులను నియమిస్తున్న అధిసూచించబడిన ఫ్యాక్టరీలు అన్నింటిని ఫ్యాక్టరీల చట్టములోని 85(1) పరిచ్ఛేదము క్రిందకు తీసుకొని రావలెనని నిర్ణయించడమైనది.

చట్టము యొక్క 8వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3) ప్రకారం, ఈ క్రింద విహితపరచబడినట్టి వివరములుగల నోటీసును బోర్డు ప్రచురించవలెను.

(ఎ) సంస్థ యొక్క నోటీసు బోర్డులో ప్రదర్శించడం ద్వారా;

(బి) ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం ద్వారా; మరియు

(సి) సంస్థ ఉన్న ప్రాంతంలో ఎక్కువగా సర్క్యులేషను ఉండి సామాన్యులకు అర్థమయ్యే భాషలో వెలువడుతున్న ఏవేని రెండు వార్తా పత్రికలలో ప్రచురించడం ద్వారా మరియు చెల్లించబడని జమ అయిన మొత్తములను బోర్డుకు బదిలీ చేసిన తేదీ నుండి మూడు సంవత్సరాల కాలావధికి ప్రతి సంవత్సరము జూన్ మరియు డిసెంబరు మాసములలో అట్టి నోటీసు సాధారణముగా అట్లు ప్రచురించబడవలెను.

గత రెండు దశాబ్దాల కాలంలో చట్టము యొక్క అమలు తీరుపై, చట్టము యొక్క సదరు 8(3)(సి) పరిచ్ఛేదము క్రింద ఏవేని రెండు వార్తాపత్రికలలో ప్రచురించవలసిన ఆవశ్యకత చాలా ఖర్చుతో కూడుకున్నదనియు మరియు కొన్ని సందర్భములలో కూడ, జారీ చేయబడవలసిన అధిసూచనకు సంబంధించి చెల్లించబడని జమ అయిన మొత్తముల మొత్తము అట్టి ప్రచురణ నిమిత్తం వ్యయమును భరించుటకు సరిపోదని అభిప్రాయపడడమైనది. ఆ విధముగా, సదరు నిబంధనను వదలివేయడం ద్వారా అట్టి ఆవశ్యకతను రద్దు చేయుట అవసరమని భావించడమైనది.

చట్టము యొక్క 8వ పరిచ్ఛేదము ఉప-పరిచ్ఛేదము (5) ప్రకారం, ఇతర విధంగా నోటీసు ననుసరించి అయినను క్లెయిమును స్వీకరించబడినపుడు, అట్టి క్లెయిము విషయంలో నోటీసు యొక్క మొదటి ప్రచురణ తేదీ నుండి నాలుగు సంవత్సరముల కాలావధి లోపల, బోర్డు అట్టి క్లెయిమును ప్రాధికార సంస్థకు బదిలీ చేయవలెను.

చట్టము యొక్క 2(11) పరిచ్ఛేదము క్రింద మూడు సంవత్సరముల గరిష్ఠ కాలావధిని నిర్దిష్టపరచిన దృష్ట్యా, చెల్లించబడని జమ అయిన మొత్తములను నిధికి బదిలీ అయిన తేదీ తర్వాత సదరు నాలుగు సంవత్సరముల గరిష్ట కాలపరిమితి అవసరం లేదని అభిప్రాయపడడమైనది. అందువల్ల నాలుగు సంవత్సరములకు బదులు ప్రచురణ తేదీ నుండి ఒక సంవత్సరమునకు పరిమితి చేయడం చాలునని అభిప్రాయపడడమైనది. తదనుసారంగా నిబంధనను తగు విధముగా సవరించాలని నిర్ణయించడమైనది.

చట్టము యొక్క 26(2) పరిచ్ఛేదము క్రింద, మొదటి తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానమునకు తక్కువ కాని ఏ న్యాయస్థానముగాని ఈ చట్టము ద్వారా లేదా దాని క్రింద శిక్షింపదగిన ఏదేని అపరాధమును గూర్చి విచారణ జరుపరాదు. అనేక కార్మిక శాసనముల విషయంలో, కేసులను త్వరితగతిని విచారణ చేయు సౌలభ్యం కొరకు, రెండవ తరగతి మేజిస్ట్రేటు న్యాయస్థానములను, స్పెషల్ మేజిస్ట్రేటు న్యాయస్థానములను ఏర్పాటు చేయడమైనది. తదనుసారం, ఈ చట్టము క్రింద ఏవేని అపరాధములను విచారణ చేయుటకు రెండవ తరగతి మేజిస్ట్రేట్ల న్యాయస్థానములు లేదా ఆ పై న్యాయస్థానములకు అధికారం ఇచ్చుట కొరకు నిబంధనలను సవరించవలెనని నిర్ణయించడమైనది.

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ

ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి (సవరణ) బిల్లు, 2015ను రాష్ట్ర శాసన మండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె. అచ్చెన్నాయుడు,
కార్మిక మరియు ఉపాధికల్పన, కర్మాగారాలు,
యువత మరియు క్రీడలు,
నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ శాఖ మంత్రి.

కె. సత్యనారాయణ రావు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly
Printing Press, Hyderabad.